తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘము

Telugu Literary And Cultural Association

# అమ్మ ఋణం

*Ankineedu Prasad*

This page uses Unicode. If your computer does not display Telugu script, please read and enjoy the pdf version. If you would like to set your computer up to display Telugu Unicode, please see help here

ఓ అమ్మా! ఎలా తీర్చుకోను నీ ఋణం! ఓ అమ్మా

మోశావుకదా నన్ను నవమాసాలు
చూశావు కదా నా మంచిచెడులు
నడిపించావు కదా నన్ను తప్పటడుగులు

చేశావు కదా నాకెన్నో సేవలు! ఓ అమ్మా!

నిద్రపుచ్చేదానివి కదా జోలపాడి నాకు నిత్యం

దు:ఖించేదానివి కదా నే జబ్బుపడితే అది సత్యం

చూసుకోవుకదా ఎన్నడూ నీ సొంతసుఖం

కాంక్షిస్తావు కదా ఎల్లప్పుడూ నీ బిడ్డల క్షేమం

జీవిస్తావుకదా ఎల్లప్పుడూ నీ బిడ్డల కోసం

మరణిస్తావు కదా ఎప్పుడైనా నీ బిడ్డల కోసం ! ఓ అమ్మా!

తీర్చుకోలేను నీ ఋణం ఎన్నిజన్మలకైనా

జన్మిస్తా నందుకు నీ కెన్నెన్ని జన్మలకైనా

జన్మ జన్మలకు నీవే నాకు అమ్మవై
జన్మ జన్మలకు నేనే నీకు బిడ్డనై

పుట్టాలని ఆశగాఉంది నీ కొడుకునకు

తీరుస్తావా అమా నా కోరికను! ఓ అమ్మా!

Post your comments on this article